teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 319 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 6 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో మరో రెండు రోజులపాటు వర్షాలు


**ద్రోణి ప్రభావంగా ఏప్రిల్ 7,8న పలు జిల్లాల్లో వానలు**

**హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ప్రభావం కారణంగా ఏప్రిల్ 7,8 తేదీల్లో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. శని, ఆదివారాల్లో మొత్తం పొడి వాతావరణమే ఉండనుందని పేర్కొంది. ఏప్రిల్ నెల 7న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో

మిగతా 2 లో



## మావోయిస్టులు జనజీవన ప్రవంతిలో కలవాలి

పిలుపునిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహార్దశ

## దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెనికి ఖ్యాతి
- కొత్తగూడంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం
- మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి
- సీఎం రేవంత్‌కు తుమ్మల ధన్యవాదాలు



“ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే.

## రాజీనామా యోచనలో సీఎస్ శాంతికుమారి..?

**ఈ నెలాఖరుతో ముగియనున్న పదవీ కాలం**

- ఆర్టీఐ ప్రధాన కమిషనర్ పదవి కట్టబెడతారని సమాచారం
- కొత్త సీఎస్‌గా రామకృష్ణా రావుకు చాన్స్..?
- సీఎం అధ్యక్షతన ఆర్టీఐ సెలక్షన్ కమిటీ మీటింగ్
- కీలక నిర్ణయం జరిగినట్లు ఊహాగానాలు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాజీనామా యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో ఆమె పదవీ కాలం ముగియనుంది. ఈ తరుణంలో ఆమెకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ పదవిని కట్టబెడతారని తెలుస్తోంది. శాంతి కుమారి స్థానంలో రామకృష్ణారావును కొత్తగా సీఎస్ గా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ

మిగతా 2 లో



## నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా

- ప్రాధాన్యతా ప్రాతిపదికన లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి దశ పనులు
- డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

02

## టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ త్వరగా విడుదల చేయాలి

**తొలి త్రైమాసికంలో రావాల్సిన నోటిఫికేషన్ ఆలస్యం**

**నోటిఫికేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న విద్యార్థులు**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం తొలి త్రైమాసికంలో ఈ నోటిఫికేషన్ విడుదలవుతుండగా, ఈసారి

మిగతా 2 లో




ఎంజేపీ గురుకుల ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లపై

## కీలక నిర్ణయం

- ప్రవేశానికి పరీక్ష విధానం రద్దు
- కొత్త విధానాన్ని అమలు చేయాలని యోచన
- మార్కుల మెరిట్ ఆధారంగా ఇంటర్, డిగ్రీ అడ్మీషన్లు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులంలో ఇంటర్, డిగ్రీ అడ్మిషన్ల పై ఆ సొసైటీ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ప్రతీయేటా గురుకులాల్లో ప్రవేశానికి పరీక్ష నిర్వహిస్తుండగా ఆ విధానాన్ని రద్దు చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఎంట్రెన్స్ ఎగ్జామ్ లేకుండా పదో

మిగతా 2 లో



## మావోయిస్టులే లక్ష్యంగా ఆపరేషన్ చేయుత

- ఆపరేషన్ చేయుత కార్యక్రమానికి భారీ స్పందన
- ఐజీ చంద్రశేఖర్ సమక్షంలో లొంగిపోయిన 86 మంది దళ సభ్యులు
- ప్రతి సభ్యుడికి రూ. 25 వేల చెక్కును అందించిన ఐజీ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయుత కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. శనివారం కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మంది దళ సభ్యులు లొంగిపోయారు. వీళ్లంతా బీజాపూర్, సుక్మా జిల్లా దళ సభ్యులుగా తెలుస్తోంది. అజ్ఞాతాన్ని

మిగతా 2 లో

## మళ్లీ ఎన్నికలు వస్తే అధికారం మాదే

- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- రజతోత్సవ సంబరాలకు సిద్ధమవుతోన్న బీఆర్ఎస్
- ఈ నేపథ్యంలో వరుసగా జిల్లాల నేతలతో సమావేశాలు



హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మళ్లీ ఎన్నికలు వస్తే అధికారం తమదేనని అంటున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రజతోత్సవ సంబరాలకు బీఆర్ఎస్ (టీఆర్ఎస్)

మిగతా 2 లో



## పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపా
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

.. వివరాలు 2లో

## నా విజ్ఞప్తిని మన్నించిన ఏపీ సీఎం, చైర్మన్‌కు కృతజ్ఞతలు

**శ్రీవారి దర్శనం విషయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని తాను గతంలో కోరారనని నా విజ్ఞప్తిని మన్నించి అందుకు అంగీకరించిన ఏపీ సీఎం చంద్రబాబు

## అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్ రామ్

**జగ్జీవన్ రామ్ జయంతి.. మంత్రి బండి సంజయ్ ఘన నివాళులు**

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశయాల సాధనకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు.



మిగతా 2 లో

## పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**అమెరికా, కరీబియన్ ప్రతినిధులను కోరిన రాష్ట్ర మంత్రి**



హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిని దర్శించుకున్న ప్రముఖ క్రికెటర్లు

.. వివరాలు 2లో

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు. 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది.

**ఫలించిన మంత్రి తుమ్మల కృషి**

అపర చాణిక్యుడిగా అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**భద్రాద్రికి మహర్దశ.. యువతకు ఉద్యోగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**ప్రత్యేక వనరులు.. దేశ స్థాయిలో ఖ్యాతి**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.

## నా విజ్ఞప్తిని మన్నించిన ఏపీ సీఎం, చైర్మన్ కు కృతజ్ఞతలు



మొదటి పేజీ తరువాయి

నాయుడు చైర్మన్ కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. టీటీడీ ద్వారా వస్తున్న ప్రతి రూపాయినీ ధార్మిక కార్యక్రమాలకే ఉపోయోగించాలని డిమాండ్ చేశారు. వీటిని ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దన్నారు. అలాగే తెలంగాణ ప్రాంతంలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోలని అనేక దేవస్థానాలు ఉన్నాయని వాటికి టీటీడీ నిధులు వెచ్చించాలని సీఎం, టీటీడీ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశంలో చాలా కాలంగా ఎదురు చూస్తున్న వక్ఫ్ చట్ట సవరణ బిల్ ఆమోదం పొందిందని, బిల్ ఆమోదం తర్వాత తాను పార్లమెంట్ నుంచి నేరుగా తిరుమలకు వచ్చానని చెప్పారు. ఈ బిల్ ఆమోదం కోసం సహకరించిన రాజకీయ పార్టీలకు, సహచర ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మావోయిస్టులే లక్ష్యంగా ఆపరేషన్ చేయుత

మొదటి పేజీ తరువాయి

వీడండి, జనజీవన స్రవంతిలో కలవండి. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాన్ని అందిస్తాం అంటూ ఆపరేషన్ చేయూతను చేపట్టింది పోలీస్ శాఖ. ఈ కార్యక్రమం కింద లొంగిపోయిన ప్రతి సభ్యుడికి రూ. 25 వేల చెక్కును ఐజీ చంద్రశేఖర్ రెడ్డి అప్పగించారు. లొంగిపోయిన వాళ్లలో 66 మంది పురుషులు, 20 మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టులు అడ్డంకిగా మారారు. పైగా మావోయిస్టు పార్టీ పేరుతో కొందరు బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే ఆ పనిని ఆపాలి. గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యుల లొంగిపోయారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 203 మంది లొంగిపోగా మరో 66 మందిని అరెస్ట్ చేశాం అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగ జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కిందటి నెలలోనూ ఆపరేషన్ చేయూతకు విశేష స్పందన లభించింది. ఒకేరోజు 64 మంది దళ సభ్యులు లొంగిపోయారు. ఇదిలా ఉంటే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్ట్ రహిత భారత్‌కు కేంద్ర హోం శాఖ పిలుపు ఇచ్చింది. ఈ క్రమంలో గత నాలుగు నెలల్లో 100 మందికి పైగా మావోయిస్టులను ఎన్‌కౌంటర్‌లలో భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ఈ క్రమంలో తాము శాంతి చర్చలకు సిద్ధమని, అవసరమైతే కాల్పుల విరమణ పాటిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టులు ఓ లేఖ రాశారు.

## పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకు



హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందుకని నిలదీశారు. శనివారం ఉదయం తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహ సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న విగ్రహ సాధన దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అణచివేత, పీడన, అంటరానితనం లాంటి రుగ్మతలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించుకుందామని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం మహాత్మా పూలే విగ్రహ ఏర్పాటులో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచేందుకే విగ్రహ సాధన దీక్ష చేపడుతున్నామని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశామని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్ల అమలులో కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదన్నారు. దేశంలో అనేక సాంఘిక దురాచారాలు అమలవుతోన్న సమయంలోనే అంతరానితనం నిర్మూలన కోసం మహాత్మా పూలే ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు సమానత్వం కోసం కృషి చేశారని తన సతీమణి సావిత్రి భాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా ఎందరో మహిళలకు ఆయన చదువు చెప్పించారని అన్నారు. ఆయనకు నివాళులర్పించడంతోనే పాలకుల బాధ్యత తీరదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. మహాత్మా పూలే ఆశయాలను అమలు చేసినప్పుడు మాత్రమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. కేసీఆర్ హయాంలో బీసీల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు ప్రవేశపెట్టి ఆయన స్ఫూర్తిని కొనసాగించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాలు దెబ్బతిన్నాయని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు, ఫీ రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల కోసం విద్యార్థులు తంటాలు పడే పరిస్థితి తలెత్తిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే పూలే విగ్రహ సాధన దీక్షకు అన్నివర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ ఎన్నికలు వస్తే అధికారం మాదే



మొదటి పేజీ తరువాయి

సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో వరుసగా జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతున్నారు. దీనిలో భాగంగా శనివారం ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి ఫాంహౌస్ లో ఈ మూడు జిల్లాల నేతలతో కేసీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయింది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్ల కూడా తగ్గిపోయాయి. రైతులకు ఎలాంటి మేలు జరగడం లేదు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మళ్లీ ఎన్నికల్లో అధికారం మనదే' అని కేసీఆర్ శ్రేణులకు ధైర్యం నూరిపోశారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఎలా సన్నద్ధం కావడంపై కేసీఆర్ పార్టీ నాయకులకు వివరించినట్లు తెలుస్తోంది. పార్టీ నాయకులతో పాటు ప్రజలను బహిరంగ సభకు తరలించే అంశాలను ప్రధానంగా చర్చించినట్లు సమాచారం.

## పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



మొదటి పేజీ తరువాయి

దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శనివారం బంజారాహిల్స్ పార్క్ హయత్ లో గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా - లాటిన్ అమెరికా అండ్ కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్ రెండో ఎడిషన్ కు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకే మేలు చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారని, ఈ పరిణామాన్ని మనకు అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశార్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆయన తెలిపారు. మెదక్‌జిల్లా జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఇటీవల ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలు ఉండగా, మరో మూడు కంపెనీలు ఇతర దేశాల వారు ఉన్నారన్నారు. రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామన్నారు. ముఖ్యంగా లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలకు మనకు మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. ఆయా దేశాలతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు ముందుకు రావాలని వారిని మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

## రాష్ట్రంలో మరో రెండు రోజులపాటు వర్షాలు



మొదటి పేజీ తరువాయి

గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏప్రిల్ నెల 8న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆ తర్వాత రానున్న మూడు రోజుల్లో రెండు నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది. కాగా, గడిచిన 24 గంటల్లో వరంగల్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్క తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసినట్లుగా టీజీడీపీఎస్ పేర్కొంది. కాగా, గురువారం హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో గురువారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఈ వర్షాలతో ఎండతీవ్రత నుంచి హైదరాబాద్ నగర ప్రజలకు ఉపశమనం లభించినప్పటికీ.. జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. ఆరబోసిన ధన్యాలు, పంట తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా కొంత ఎండవేడిమి తగ్గినట్లయింది.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిని దర్శించుకున్న ప్రముఖ క్రికెటర్లు



హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల్లో జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి ఒకటి. రోజూ ఈ ఆలయాన్ని వందల మంది భక్తులు సందర్శిస్తుంటారు. తెలుగు ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకుంటుంటారు. తాజాగా ఈ ఆలయానికి ప్రముఖ క్రికెటర్లు నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ వచ్చారు. శనివారం ఉదయాన్నే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అప్పటికే అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు వారిని చూసి షాకయ్యారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు వీల్లేకుండా పోయింది. కాగా, రేపు ఉప్పల్ మైదానం వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడబోతోంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో SRH నాలుగు మ్యాచులు ఆడి ఒకటి గెలిచి, మూడు ఓడింది. మూడు మ్యాచులు ఆడిన గుజరాత్ జట్టు.. ఒకటి గెలిచి రెండు ఓడింది. దీంతో వరుస ఓటములతో ఉన్న ఈ రెండు జట్లు ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలని పట్టుమీదున్నాయి. మరి ఎవరిపై ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.

## రాజీనామా యోచనలో సీఎస్ శాంతి కుమారి..?

మొదటి పేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్‌గా ఉన్న సోమేశ్ కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే ప్రధాన సమాచార కమిషనర్ 2020 ఆగస్టు 24న, చివరి సమాచార కమిషనర్ 2023 ఫిబ్రవరి 24న తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. అప్పటి నుంచి ఎవరి నియామకమూ జరగలేదు. ఢిల్లీలోని కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ తో పాటు రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్, కమిషనర్ల పోస్టులను 8 వారాల్లోగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 7న కేంద్ర, రాష్ట్రాలను ఆదేశించింది. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు, ప్రధాన కమిషనర్ లేక పోవడం వల్ల ఆర్టీఐ కింద ఇన్ఫర్మేషన్ పొందం కొంత కష్టతరంగా మారిందనే ఆరోపణలున్నాయి. గతంలో ప్రధాన కమిషనర్లుగా రాజా సదారాం, బుద్ధామురళి పనిచేశారు. తర్వాత ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు. గతేడాది జూన్ నెలలో ఈ పదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించింది. పలువురు జర్నలిస్టులు, న్యాయవాదులు, పదవీ విరమణ చేసిన అధికారులు ఈ పదవుల కోసం దరఖాస్తు సమర్పించగా వాటిని వడపోసి, అర్హులైన వారితో జాబితాను సిద్ధం చేశారని సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ గా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆమె ఈ పదవి కోసం తనవంతుగా ప్రయత్నాలు చేసుకుంటున్నారనే వార్త సచివాలయ వర్గాల్లో గత నెల రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇవాళ జరిగిన సమావేశంలో ఆమె పేరు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ప్రభుత్వం తన పేరు ఖరారు చేయగానే ఆమె స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారని సమాచారం.

## టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ త్వరగా విడుదల చేయాలి

మొదటి పేజీ తరువాయి

అది ఆలస్యమవుతోంది. విద్యాశాఖ వర్గాల సమాచారం ప్రకారం, పీజీ సెట్ మెంబర్ సెక్రటరీ నరేష్ కుమార్ రెడ్డి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా నియమించబడ్డారు. తద్వారా, తన కొత్త భాధ్యతల్లో నిమగ్నమై ఉండటంతో టీజీ సెట్ నోటిఫికేషన్ విడుదలకు ఆలస్యం జరుగుతోందని విశ్వసనీయ సమాచారం. తెలంగాణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం సెట్ లేదా నెట్ అర్హత అవసరం. ప్రత్యేకంగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కళాశాలలో బోధనకు సెట్ అర్హత ఉన్న అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి. దీంతో, ఇటీవల పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ తక్షణ చర్యలు చేపట్టి నోటిఫికేషన్ త్వరగా విడుదలయ్యేలా చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### పిలుపునిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరు అని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు.

**50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం**

50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్ షా. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ప్రధాని మోదీ ఉన్నారని చెప్పారు. అయితే, స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టురహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.

## నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ సీనియర్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మొదటి దశ పనులు ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టనున్నారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, వివిధ రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కరివెన రిజర్వాయర్ వరకు పనులు వేగవంతం చేయడంతోపాటు నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్‌ల మధ్య ప్యాకేజీ-%×××% కాలువ పనులు వెంటనే ప్రారంభించి 2025 అక్టోబర్ నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసేలా నిర్ణయం తీసుకున్నారు. రిజర్వాయర్ సామర్థ్యాలు ఇంపౌండింగ్ లక్ష్యాలలో నార్లాపూర్(6.40 టీఎంసీ), ఏదుల (6.55 టీఎంసీ), వట్టెం (16.70 టీఎంసీ), కరివెన(19.00 టీఎంసీ) వద్ద అన్ని రిజర్వాయర్ పనులు సకాలంలో పూర్తి చేయనున్నారు. తద్వారా డిసెంబర్ 2025 నాటికి సుమారు 50 టీఎంసీ నీటిని నిలుపుదల చేయాలని నిర్ణయించారు. ఎలక్ట్రికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం పంపింగ్ స్టేషన్లలో 400 కెవి సబ్‌స్టేషన్‌లను పూర్తి చేసేందుకు టిజిట్రాన్స్‌కోకు ఏఎన్‌ఆర్262 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. జూలై 2025 నాటికి పంపుల డ్రై రన్ నిర్వహించబడుతుందన్నారు. రిజర్వాయర్ కెపాసిటీ పునరుద్ధరించనున్నారు. తద్వారా 12 టీఎంసీల అసలు నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డీ-సెడిమెంటేషన్ పనులను చేపట్టాలని నిర్ణయించారు. సమీక్షలో తీసుకున్న నిర్ణయాలతో ప్రధానంగా తెలంగాణ వ్యాప్తంగా సాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతానికి, వ్యవసాయం తాగునీటి అవసరాల కోసం స్థిరమైన నీటి వనరులను నిర్ధారించడంలో ప్రభుత్వ నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సాధిస్తోందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంజేపీ గురుకుల ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లపై కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

తరగతిలో వచ్చిన మార్కులు, మెరిట్ ఆధారంగా ఇంటర్ అడ్మీషన్లు, ఇంటర్ లో వచ్చిన మార్కులు, మెరిట్ ఆధారంగా డిగ్రీ అడ్మిషన్లు ఇవ్వాలని సొసైటీ నిర్ణయించింది. ఈ విధానం ద్వారానే త్వరలో ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చేందుకు గురుకుల సొసైటీలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఎస్సీ గురుకుల సొసైటీలో ఇంటర్ ప్రవేశాలకు చేపట్టిన పైలట్ ప్రాజెక్టు మంచి ఫలితాలను ఇస్తోంది. దీంతో ఈ విధానాన్ని అన్ని గురుకులాల్లో అమలు చేయాలని సొసైటీలు నిర్ణయించాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల సొసైటీ పరిధిలో 261 ఇంటర్ కాలేజీలు, 33 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇందులో ఇంటర్, డిగ్రీ కలిపి మొత్తం 25వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్ రామ్

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని అన్నారు. అంబేద్కర్ నుండి జగ్జీవన్ రామ్ వరకు అడుగడుగునా కాంగ్రెస్ అవమానించిందని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించి మంత్రి పదవికి రాజీనామా చేయించిన పార్టీ కాంగ్రెస్ అని డూప్లికేట్ గాంధీలకు భారతరత్న ఇచ్చి అంబేద్కర్‌ను విస్మరించారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ తరువాత దేశాన్ని పాలించే సత్తా బాబూ జగ్జీవన్ రామ్‌కు ఉన్నా ప్రధాని ఇవ్వకుండా ఎమర్జెన్సీ పెట్టి అరాచకం సృష్టించారని అన్నారు. తెలంగాణలోని రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నది మోడీ ప్రభుత్వమే అని అన్నారు. అయినప్పటికీ సన్న బియ్యం పేరుతో కాంగ్రెస్ తామే సొంతంగా పంపిణీ చేస్తున్నట్లు డ్రామాలాడుతోందని విమర్శించారు. కళాకారులను మైమరపించేలా కాంగ్రెస్ నేతల డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ధాన్యం కొనుగోలు సరిగా చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రేషన్ షాపుల్లో మోడీ ఫొటో పెట్టాల్సిందే అని డిమాండ్ చేశారు. వాళ్లు పెట్టకపోగా బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటోలు పెడితే చించి వేయించడం ఎంత వరకు కరెక్ట్? అని అడిగారు. అసలు ప్రధాని ఫొటో పెడితే మీకున్న అభ్యంతరమేంటి అని ప్రశ్నించారు. తక్షణమే రేషన్ షాపు(%=ఛ్ఆశీఅ ్రాష్ట్రశీజూ%)ల వద్ద ప్రధాని ఫొటో పెట్టాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్ల వద్దకు వెళ్లి భోజనం చేసి సమస్యలు తెలుసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షులకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. హెచ్ సీయూ భూముల విషయంలో కాంగ్రెస్ అమానుషంగా వ్యవహరించిందని అన్నారు. ప్రభుత్వ తీరును వ్యతిరేకించిన యూనివర్శిటీ స్కాలర్ రోహిత్‌పై దాడి చేసి జైలుకు పంపడం సరికాదని తెలిపారు. అక్రమంగా ఆయుధాల కేసు పెట్టి రోహిత్ జీవితాన్ని నాశనం చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై ఇంత అమానుషంగా వ్యవహరించిన కాంగ్రెస్ తీరును జనం అసహ్యించుకుంటున్నారని తెలిపారు. బేషరతుగా విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. భూముల అమ్మకాల్లో బీఆర్ఎస్‌ను మించి కాంగ్రెస్ పోటీ పడుతోందని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు కలిసి భావి తరాలకు గజం జాగా లేకుండా చేస్తున్నాయని అన్నారు. 'దేశద్రోహ మజ్లిస్ పార్టీకి, దేశభక్తిగల బీజేపీ పార్టీకి హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ జరుగబోతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడి హైదరాబాద్‌ను మజ్లిస్ కు అప్పగించేందుకు సిద్ధమైనయ్. ఓటేయబోయే హైదరాబాద్ కార్పొరేటర్లరా?.. దేశభక్తి పార్టీ అభ్యర్థికి ఓటేస్తారా?.. దేశద్రోహ పార్టీకి ఓటేస్తారా? ఆలోచించండి' అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## ఎస్సి కాలనీలో దళితులతో భోజనం చేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): హన్మకొండ 4 వ డివిజన్ పెద్దమ్మగడ్డలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు ఆధ్వర్యంలో ఈ రోజు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు ఎస్.సి కాలనీలో ఇనుముల మణెమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎం .ఎల్. ఏ కుటుంబ సభ్యులకు బట్టలు ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం మా జీవితాల్లో వెలుగలు నింపాయనీ అన్నారు. మేము రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

**11 వ డివిజన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున 11 వ డివిజన్ రంగంపేటలో డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసిలో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, సీనియర్ నాయకులు మహమ్మద్ సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ,గన్నారపు కమల్, తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి, ఎస్. రమేష్, ఇమ్మడి దోర్తి, శ్రీకాంత్, ఝాన్సీ, మాలతీ నిర్మల తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 31 వ డివిజన్ వాసవి కాలని, దుర్గాదేవి కాలని మరియు ప్రశాంత్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజ్లకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్ మరియు కాలని వాసులు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి చల్లా పరామర్శ



ఆత్మకూరు, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మద్దూరి సాంబయ్య తల్లి మల్లమ్మ మరణించడం జరిగింది. విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షను దైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రునాయక్**





మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): చిన్న తనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను దైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రునాయక్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు జిల్లా అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ

జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి,దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించార న్నారు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్ధాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని సూచించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ ఎంతకైనా తెగిస్తుంది : ఎమ్మెల్యే నాయిని

**జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర**





హనుమకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 51, 57, 59 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులూ కార్యకర్తలతో 57 వ డివిజన్ గోకుల్ జంక్షన్ నుండి ప్రారంభమై 51 వ డివిజన్ శాంతినగర్ హౌసింగ్ బోర్డు వరకు సాగింది. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కాజిపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని అన్న గౌరవ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖర్జున ఖర్గే మరియు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిరహించారు. బిజెపి అంబేద్కర్ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ–ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా, అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెల్లాలని, అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ యాదవ్, కొండా నాగరాజు, పురెల్ల రవికిరణ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, కేతిడి దీపక్ రెడ్డి, వడ్డేపల్లి రవీందర్, తాళ్ళపల్లి మేరీ, తాళ్ళపల్లి సుధాకర్, రవి నాయక్, బంక చంద్ర శేఖర్, కొంటె సుకన్య, తేళ్ళ సుగుణ కిశోర్, కౌటిల్ రెడ్డి, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రాం



ములుగు జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం రవి చందర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహెూత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోహొహరిత విప్లవం, భారతష్యావసాయాన్నిఘొధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గీసుకొండ మండలంలో ఎక్సయిస్ దాడులు

**నాటు సారా విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్**

**ఎక్సయిస్ సీఐ పరకాల పి. తాతాజీ**






పరకాల, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): ఎక్సయిస్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం గీసుకొండ, మనుగొండ, ఎలుకుర్తి లలో దాడులు నిర్వహించి గీసుకొండకు చెందిన పోలేపాక సవిత, కోట స్రవంతి, ఎలుకుర్తికి చెందిన బొడిగే దేవేంద్ర, బొల్లు సాంబ లక్ష్మి, మనుగొండ కు చెందిన ఎంబడి మల్లమ్మ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (25) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ ఐ జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, విజయ్ కుమార్ పాల్గొన్నారని ఎక్సయిస్ సీఐ పరకాల పి. తాతాజీ తెలిపారు.

## అవుట్డోర్ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళ్లు

**కోడెపాక భాస్కర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజర్**



పరకాల, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో అమరధామం ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 198లో ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ గారు జన్మించారు ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారు పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్నారు అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారు ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు. సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హమండ్ కమిషన్ ముందు వాదన వినిపించారు. రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి తర్వాత కమ్యూనికేషన్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయ, రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి .కాంగ్రెస్ (ఇందిరా) పార్టీ సభ్యుడుగా కూడా పనిచేశారు 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారు. దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన దుర్గా పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహెూన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈరోజు బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ బాపిరెడ్డి సంతోష్ సతీష్ రాంబాబు గోపికృష్ణ రవి నాయకులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మెన్ కలిసిన కాంగ్రెస్ నాయకులు



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్05(తీన్మార్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మెన్ గా నియమించబడిన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ని శనివారంనాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి కొండన్న యాదవ్,దేశి నరసింహ యాదవ్,తిరుపతయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట**

**పేద ప్రజల పక్షాన నిలిచే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం**

**పలుచౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి**



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 27వ డివిజన్ గోవిందరాజులగుట్ట, 32వ డివిజన్ లోని ఎస్ ఆర్ ఆర్ తోట, 37 డివిజన్ తూర్పు కోట కొత్త గడ్డ, 18వ డివిజన్ లేబర్ కాలనీ గాంధీనగర్ చౌక ధరల దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలసి ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు. సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల క్రింద రూ 62 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బల్దియా పరిధిలోని 27 వ డివిజన్ డివిజన్లో 30 లక్షల రూపాయల వ్యయంతో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు, 26వ డివిజన్ సిఖ్ వాడాలో బల్దియా ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల

ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు, 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో 22 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత కార్పొరేటర్లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 12 వేల కోట్ల రూపాయలు మొత్తం 15 నెలల్లో 33 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి రైతుల గుండెల్లో ఇందిరా గాంధీ సోనియా గాంధీ ల పేర్లు శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. వరంగల్ జిల్లాలో 509 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 66 వేల 429 తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ప్రతి నెల 50 వేల 145 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ లు

చింతాకుల అనిల్ కుమార్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, భోగి సువర్ణ, వస్కుల బాబు, పోశాల పద్మ బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్,గుండు చందన పూర్ణ చందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, పౌరా సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





ములుగు జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): శనివారం ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు యందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకు పతి మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించడం జరిగింది . అనంతరము కళాశాల కార్యాలయ సిబ్బంది మరియు కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు నివాళు లు అర్పించడం జరిగింది . అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ జగదీష్ సూపర్డెంట్ గారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. వారు స్వాతంత్ర్య సమరయోధులని అలాగే దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు. సమానత్వం కొరకు, దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు, విశిష్ట సేవలు అందించారనీ తెలిపారు. అనంతరము డాక్టర్ లకుపతి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని, ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని, కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు గణనీయంగా కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో మనము నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారుతెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మరియు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఈనెల 8న జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయండి**

**పోస్టర్ ఆవిష్కరించిన న్యూ డెమోక్రసీ నాయకులు**



హనుమకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉదయం 11 గంటలకు జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ఈరోజు హనుమకొండ కాళోజి సెంటర్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు . ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అమరా హై అంటూ, అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధించి ఆ సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని వారు ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో ఉన్న చట్టాలను మోడీ అమిత్ షా ల ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదనీ విమర్శించారు. ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధము, జాతిహననాన్ని కొనసాగిస్తున్నదని అంటూ ఇది సామ్రాజ్యవాద బహుళ జాతి సంస్థలకు, దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టెందుకైనని అన్నారు. గత ఏడాది జనవరి నెల ప్రారంభం నుండి నేటి వరకు, 400 లకు పైగా మంది ఆదివాసులను అలాగే మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్ ల పేరుతో చంపేస్తున్నాయని వారు విమర్శించారు. ఈ మరణకాండ కు వ్యతిరేకంగా జరిగే ధర్నాకు వివిధ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి బన్న నర్సింగం అనిల్ రాజేష్ శ్రీను మురళి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు అందుకున్న చిన్నారులు

**సాంకేతిక విజ్ఞానంతోనే మెరుగైన విద్య అవకాశాలు**

**నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీజీఎం దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి**

**విద్యార్థికి సామాజిక అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలి**

**ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి**




నల్లగొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): నేడు నల్లగొండ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ప్రైమరీ విభాగం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు శనివారం నారాయణ స్కూల్ లో ప్రీ ప్రైమరీ యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ సి.కే హాస్పిటల్ డాక్టర్ రవి ప్రకాష్ డాక్టర్ సుమలత నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీజీఎం దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి మరియు నల్లగొండ జోన్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ దేశం ప్రధాన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని యువతను జాతీయ సంపదగా తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ సుమలత తెలిపారు అదేవిధంగా డీజీఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి గురించి చింతించకుండా ధైర్యంగా సవాలను ఎదుర్కోవడం వలన సంతృప్తికరమైన జీవితం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్ ఓ డి స్వాతిలక్ష్మి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సింధు, ప్రిన్సిపల్ దివ్య, ఏవో తరుణ్ రెడ్డి, అకాడమిక్ డీన్ విజయ్ కుమార్ రెడ్డి, మరియు, కరుణ వైస్ ప్రిన్సిపల్స్ అఫ్రీన్ బేగం, ప్రత్యూష, దివ్య, మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 4వ బెటాలియన్లో ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కమాండెంట్ పి. కృష్ణ ప్రసాద్**




మామునూరు, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జాగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో (ఇంచార్జి కమాండెంట్) అసిస్టెంట్ కమాండెంట్ పి. కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ బెటాలియన్లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ బాబు జాగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పాటుబడిన మహానాయకుడు. సామాజిక సమానత్వం పై అందరినీ చైతన్యపరిచేందుకు 1934లో అలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారని, ఇతను పార్లమెంట్ సభ్యుడు మరియు భారత ప్రభుత్వంలో కాబినెట్ మంత్రిగా కూడా పనిచేసారు. భారతదేశ స్వాత్రంత్ర ఉద్యమం లో కీలకంగా పని చేసారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వీరన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రవి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**ఎమ్మెల్సీ, జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో చెక్కుల పంపిణి**





ములుగు, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్ కి చెందిన ఎమ్డీ. నస్రత్ కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నచే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేసి, మల్లన్న చేతుల మీదుగా నస్రత్ కూమారుడు ఎమ్డీ హైమద్ పాషాకి తన కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం శనివారం అచ్చునూరి కిషన్ లబ్ధిదారురాలు ఎమ్డీ నస్రత్ ఇంటికి వెళ్ళి ఇటీవల మంజూరు అయినా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆమెకు ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ పేదవర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఎంతో, కొంత భరోసా గా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడుతు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, ఆర్థిక భారం'తో ఇబ్బందిపడ్డ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కొంత భరోసాగా ఉండడం జరుగుతుంది, కావున బాధితులు ఎవరు ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూచించారు అని కిషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం

**తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి**

**అధికారులు అలసత్వం వహించద్దు :హుస్సేన్ నాయక్**




ములుగు జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మి రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి



**శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని డా బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమని అన్నారు. నేటితరం యువతకు డా బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆచరణలో సామాజిక స్ఫూర్తిని నాటిన మహానాయకుడిగా గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్క భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత నేత, బాబు జగ్జీవన్ రామ్

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది మరియు కాకెల్లి సైమన్ కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామివారి వేడుకలు ప్రశాంతంగా వీక్షించెందుకు ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాచలం, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): స్వామివారి వేడుకలు భక్తులు ప్రశాంతంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శనివారం మిథిలా స్టేడియంలో సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సెక్టార్ అధికారులు విధులు అత్యంత కీలకమని తెలిపారు. 6వ తేదీ ఆదివారం ఉదయం ఉదయం 5.30 గంటలకు సెక్టార్ అధికారులు, సిబ్బంది కేటాయించిన సెక్టార్ విధులకు హాజరు కావాలని సూచించారు. సెక్టార్ అధికారులు నిర్వహించే విధులపై క్లారిటీ ఉండాలని స్పష్టం చేశారు. భక్తులు ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి భక్తులు రావడం వల్ల రద్దీ పెరుగుతుందని భక్తులు ఇబ్బందులు పడతారని అన్నారు. తలంబ్రాలు మిథిలా స్టేడియంలో తలంబ్రాలు ఇవ్వబడవని, తలంబ్రాలు కొరకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ద్వారా ఉచిత పంపిణీకి ఏర్పాట్లు చేశామని భక్తులు గమనించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ప్రతి సెక్టార్ లో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. టికెట్ ఉన్న భక్తులను మాత్రమే కళ్యాణ మండపంలోకి అనుమతించాలని, టికెట్ లేకుండా రానిస్తే సెక్టార్ అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులకు ఉపశమనం కలగడానికి ప్రత్యేకంగా మిస్ట్ ఫాగర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడీపీ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ దామోదర్ సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీలో బీసీల స్థానం ఎక్కడ

### బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్05(తీన్మార్ న్యూస్) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీసీలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కడం లేదని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ కోరారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల విషయంలో ఇప్పటివరకు బీసీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తీవ్ర అన్యాయమే జరిగిందని అన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి చూసుకుంటే చిన్నారెడ్డి, శివసేనారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కెవిన్ రెడ్డి,ఏపీ జితేందర్ రెడ్డి, జగదీశ్వర్ రావు, గుర్నాథ్ రెడ్డి నిన్ననే ఇంకో కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతకు స్వీకరించిన సీత దయాకర్ రెడ్డి ఇలా చూసుకుంటూ పోతే మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షునిగా కూడా మధుసూదన్ రెడ్డి ఉండడం ఈరోజు తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏపీ మిథున్ రెడ్డి ఎన్నిక కావడం కొసమెరుపు,ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీసీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అనడంలో ఎలాంటి సందేహమే లేదని తెలిపారు.ఈ ఉమ్మడి జిల్లాలో బీసీలు దాదాపు 65% దాకా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులలో ఇంతటి అవమానాన్ని చేయడం బీసీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా మంది బీసీలకు కాస్త అయిన న్యాయం జరుగుతుందని భావించిన బీసీ సమాజానికి అన్యాయమే జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇలాగే బీసీల పట్ల వ్యతిరేకంగా ముందుకెళ్తే భవిష్యత్తులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవడంతోపాటు త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలందరూ సిద్ధమౌతమని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు,నవీన్ గౌడ్,భీమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్

### బడుగు బలహీన వర్గాల ఆదర్శమూర్తి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అనే వివక్షతను ఎదుర్కొని దేశంలోఏ అత్యున్నత స్థాయికి ఎదిగారని కీర్తించారు. 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారు. అనంతరం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ని అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి, వీరస్వామి, రఘు, రాజ్ కుమార్, యాకుబ్, అశోక్, దశరథం, ప్రదీప్, దేవమ్మ, రామ్మూర్తి, రాకేష్, ప్రశాంత్, అనిల్, సృజన్, చందర్, దువ్వ కనకరాజు, మహమూద్, శంకర్, శ్రీధర్, కోటేశ్వర్, వీపీ రెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



జనగామ జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షులు పార్నంది వెంకట స్వామి సభాధ్యక్షతన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి.నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగా రూపుదిద్దుకున్న బాబూ జగజ్జీవన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడంతోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్ల తోనే ఎదుగుతూ వారి ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరముందని అన్నారు. దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసం తో బీహార్ నుండి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు. విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలని, జీవిత చరిత్రను పాఠ్య అంశముగా చేర్చాలన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. జిల్లాలో షెడ్యూల్ కులాల పాఠశాలలు, గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించు కోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువా లతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మెడ శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బొట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు , గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్.కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

### దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### హనుమకొండలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. తాను ఐపీఎస్ స్థాయికి ఎదగడానికి మహనీయులు కృషి వల్లనేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు, యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నామని అన్నారు. వీటి ద్వారా చాలా జాబ్స్ కోసం కావాల్సిన స్కిల్స్ డెవలప్ చేసేలా అన్నీ కూడా మనం ప్రొవైడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంపొందించే అంశంపై ఎక్కువ అవేర్నెస్ కల్పించాలని కోరారు. విద్యార్థులు యువత చదువులతోపాటు సమాజంలో ఏం జరుగుతుందనేది తెలుసుకునేందుకు ప్రతిరోజు న్యూస్ పేపర్స్ చదవాలని, తద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. దేశానికి సమాజానికి సేవలందించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో అంత పెద్ద స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మైండ్ లో పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్ టీ రిజర్వేషన్ కోట ఎక్కువ ఉంటదని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని భారత ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన గొప్ప చరిత్ర బాబూ జగ్జీవన్ రామ్ దని పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట రని మాట్లాడుతూ పీడిత వర్గాల ప్రజల పక్షాన నిలబడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. అంబేద్కర్ రైటర్ అని, బాబూ జగ్జీవన్ రామ్ ఫైటర్ అని పేర్కొన్నారు. మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ వ్యాఖ్యాత మఖ్దుమ్ వ్యాఖ్యానం ఆకట్టుకోగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బోట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్ స్కీంలో పెట్టుబడి..

## పదేళ్లలో మీ డబ్బు రెట్టింపు, ఎలాగంటే..

ప్రస్తుత కాలంలో అనేక మంది కూడా స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ సేవింగ్స్ అంటూ పెట్టుబడులు చేస్తున్నారు. కానీ సీనియర్ సిటిజన్లతో పాటు అనేక మంది కూడా పోస్టాఫీస్ స్కీం పెట్టుబడులు బెస్ట్ అని చెబుతున్నారు. అంతేకాదు ఇవి మీకు ఎలాంటి రిస్క్ లేకుండా రాబడులను అందిస్తాయని అంటున్నారు. ఇవి ఇప్పటికే నిరూపించాయన్నారు. ఈ క్రమంలో పోస్టాఫీస్ డిపాజిట్ స్కీం(%఑ణ - ఎవతీఎ ణవజూశీంఱ%) ద్వారా మీ పెట్టుబడులను డబుల్ చేసుకోవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**పెట్టుబడి డబుల్**

పెట్టుబడులు చేసే ముందు మనం ఎంచుకునే పథకాలు, వాటి వడ్డీ రేట్లు, పన్ను మినహాయింపు లాభాల వంటివి కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం పోస్టాఫీస్ %఑ణ% పథకం ద్వారా స్థిరమైన వడ్డీతోపాటు నమ్మకమైన రాబడులను అందిస్తుంది. ప్రస్తుతం ఈ స్కీంలో డిపాజిట్ వడ్డీ రేటు 7.5% లభిస్తుంది. ఈ పథకం మరో ముఖ్యమైన విశేషం ఏంటంటే మీరు 10 సంవత్సరాల పాటు పెట్టుబడిని కొనసాగిస్తే దీనిలో మీ డబ్బు రెట్టింపు అవుతుంది. అది ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఉదాహరణకు మీరు 10 సంవత్సరాల పాటు రూ. 5 లక్షలను పోస్ట్ ఆఫీస్ %఑ణ% పథకంలో పెట్టుబడి చేస్తే, 7.5% వడ్డీ రేటుతో, 10 సంవత్సరాల తరువాత మీకు రూ.10,51,175 పొందవచ్చు. ఇది, మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం (5 లక్షలు) కంటే రెట్టింపు అయ్యింది. అయితే దీనిలో వడ్డీని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి లెక్కిస్తారు. ఈ కారణంగా మీరు మరింత లాభాన్ని పొందే ఛాన్సుంది.

**పోస్టాఫీస్ TD పథకం ప్రయోజనాలు**

పోస్టాఫీస్ %఑ణ% పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. దీంతోపాటు దీని ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి. అంతేకాదు దీనిలోని 7.5% వడ్డీ రేటు ఇతర బ్యాంకు %ఖీణ%లతో పోలిస్తే ఎక్కువగా ఉండటం విశేషం. బ్యాంకుల %ఖీణ%లలో సాధారణంగా 6-7% మాత్రమే ఉంటుంది. ఈ పెరిగిన వడ్డీ రేటు, మీకు పెద్ద మొత్తంలో రాబడులను అందించడానికి సహాయపడుతుంది.

**పెట్టుబడి ప్రారంభం చాలా సులభం**

ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి గరిష్ట మొత్తానికి ఎటువంటి పరిమితి లేదు. మీరు కనీసం 1000 రూపాయలతో ప్రారంభించవచ్చు. ఈ పథకాన్ని మీరు 1000 రూపాయలతో ప్రారంభించవచ్చు. ఇకపై, మీరు రూ. 1 లక్ష, 5 లక్షలు లేదా మరిన్ని మొత్తాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు. దీంతోపాటు 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పెట్టుబడి పెడితే, సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు కూడా పొందవచ్చు. ఈ మినహాయింపుతో మీరు పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చు.

**పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన నియమాలు**

పోస్టాఫీస్ %఑ణ% పథకంలో పెట్టుబడిని ప్రారంభించేటప్పుడు, కొన్ని ముఖ్యమైన నియమాలు తప్పక తెలుసుకోవాలి. ఈ పథకంలో 6 నెలల ముందు డబ్బును మీరు ఉపసంహరించుకోలేరు. అయితే, 6 నెలలు పూర్తయిన తర్వాత డబ్బును ఉపసంహరించుకుంటే, పొదుపు ఖాతా ప్రకారం వడ్డీ అందుతుంది. ఈ కారణంగా, ఈ పథకంలో పెట్టుబడి పెట్టేటప్పుడు, మీరు మీ డబ్బును ఒక నిర్దిష్ట కాలం పాటు తీసుకోకుండా ఉంచడానికి సిద్ధంగా ఉండాలి. మీరు ముందుగా నిర్ణయించిన కాలవ్యవధిని పూర్తి చేసిన తర్వాత, మీరు ఈ ఖాతాను పొడిగించురకోవచ్చు. ఇది మీకు మరింత లాభాలను తెచ్చిపెట్టే అవకాశాన్ని ఇస్తుంది.

# హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ నుంచి నయా అప్‌డేట్..

## ఇక ఆ సమస్య తీరినట్టే

**ముంబయి:** హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ HDFC అసెట్ మేనేజ్‌మెంట్.. వాట్సాప్ ఆధారిత ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ 'ట్యాప్2ఇన్వెస్ట్'ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ప్రస్తుత కేవైసీ-వెరిఫైడ్ ఇన్వెస్టర్లను వాట్సాప్‌లో క్లిక్ ఆధారిత ఇంటర్‌ఫేస్ ద్వారా మ్యూచువల్ ఫండ్ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుందని మ్యూచువల్ ఫండ్ హౌస్ తెలిపింది. టెక్స్ట్ కమాండ్లపై ఆధారపడే సాంప్రదాయ వాట్సాప్ ఆధారిత పెట్టుబడి సేవల మాదిరిగా కాకుండా, ట్యాప్ 2ఇన్వెస్ట్ వాట్సాప్‌లో యూజర్ ఫ్రెండ్లీ, యాప్ లాంటి అనుభవాన్ని అందిస్తుంది.

పెట్టుబడిదారులు నేరుగా వాట్సాప్ (091-82706 82706) ద్వారా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (SIP) లేదా పెద్ద మొత్తం పెట్టుబడులు పెట్టవచ్చు. యూపీఐ, ఆటోపే, నెట్ బ్యాంకింగ్, ఇతర డిజిటల్ పేమెంట్ ఆప్షన్లకు ఈ ప్లాట్ఫామ్ సపోర్ట్ చేస్తుందని ఫండ్ హౌస్ తెలిపింది. వాట్సాప్ వంటి సుపరిచిత ప్లాట్‌ఫామ్‌లో ఇన్వెస్టర్లు తమ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను నిర్వహించడానికి 'ట్యాప్2ఇన్వెస్ట్' సురక్షితమైన మార్గాన్ని అందిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ ఎండీ, సీఈఓ నవనీత్ మునోత్ వెల్లడించారు.




# పుంజుకున్న బీఎస్ఎన్ఎల్

## కొత్తగా 55 లక్షల మంది కస్టమర్లు..మొత్తం ఎంతంటే..




దేశంలో ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ గత కొన్ని నెలలుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మళ్లీ వార్తల్లోకి వచ్చింది. అయితే ఈసారి గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ గత ఆరు నెలలలో 55 లక్షల (5.5 మిలియన్ల) కొత్త కస్టమర్లను పొందినట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇటీవల పార్లమెంటులో ప్రకటించారు. 2024 ఆగస్టు నుంచి 2025 ఫిబ్రవరి వరకు ఈ సంస్థ కొత్త కస్టమర్లను పొందింది. జూన్ 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు, బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 85.5 మిలియన్ల నుంచి 91 మిలియన్లకు పెరిగింది. ఇది నిస్సందేహంగా బీఎస్ఎన్ఎల్ ప్రతిష్టను పెంచుతుందని చెప్పవచ్చు.

**కమర్షియల్ అండ్ సర్వీస్ రంగంలో**

ప్రైవేటు కంపెనీల గట్టి పోటీ ఇస్తున్న సమయంలో కూడా బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్యను పెంచుకోవడం విశేషమనే చెప్పాలి. అయితే ప్రైవేట్ సంస్థలు తమ రీఛార్జ్ ధరలను పెంచిన క్రమంలో అనేక మందికి బీఎస్ఎన్ఎల్ ప్రత్యమ్నాయ మార్గంగా నిలుస్తోంది. పొలిటికల్, కమర్షియల్ అండ్ సర్వీస్ రంగాలలో దాని ప్రతిష్టను పెంచడం కోసం బీఎస్ఎన్ఎల్ "కస్టమర్ సర్వీస్ మాసం"ను ప్రారంభించింది. ఇది ఏప్రిల్ నెలలో అమలు చేయనున్నారు. ఈ నెలలో, బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం ద్వారా సేవా నాణ్యతను మెరుగుపరచుకోనుంది.


**4G & 5G నెట్‌వర్క్ సామర్థ్యం**

ఈ క్రమంలో బీఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్ సామర్థ్యాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. జూన్ 2025 నాటికి 104,000 కొత్త 4G టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే, దాదాపు 80,000 టవర్లు నిర్మించబడ్డాయి. ఈ టవర్లు ప్రత్యేకంగా స్వదేశీ సాంకేతికతతో నిర్మించబడ్డాయి. వాటిని 5G నెట్‌వర్క్‌కు సులభంగా అప్‌గ్రేడ్ అయ్యేలా రూపొందించబడ్డాయి. కొత్త కస్టమర్ల సంఖ్య పెరగడంతో సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక సంస్థగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడి, బీఎస్ఎన్ఎల్ తన స్థానాన్ని పునరుద్ధరించుకుంది.

**5G టెక్నాలజీ పరీక్షలు**

బీఎస్ఎన్ఎల్ 4G రోలౌట్‌ను పూర్తిచేసిన తర్వాత, 5G నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం కూడా మొదలు పెట్టింది. 5G నెట్‌వర్క్‌ను అనేక నగరాల్లో పరీక్షించి, పూర్తిగా అమలు చేయడానికి సిద్ధమవుతుంది. ప్రస్తుతం BSNL పూణే, కోయంబత్తూర్, కాన్పూర్, విజయవాడ, కొల్లం వంటి ప్రధాన నగరాల్లో 5G టెక్నాలజీ పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ పరీక్షల విజయవంతమైతే త్వరలోనే దేశవ్యాప్తంగా 5G సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం, దేశంలో మొబైల్ సేవలు అందించే ప్రధాన కంపెనీలలో ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, జియో, బీఎస్ఎన్ఎల్ ఉన్నాయి. ప్రస్తుతం వీటి మధ్యనే పోటీ కొనసాగుతోంది.

# పసిడి రేటు ధమాల్.. వెంటనే కొనేసేయండి



చాన్నాళ్ల తరువాత బంగారం ధరలు భారీగా పడిపోయాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆర్థిక అనిశ్చితి నెలకొనగా.. గోల్డ్ రేట్లు విపరీతంగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరాయి. అయితే ప్రస్తుతం బంగారం ధరలు గరిష్టస్థాయి నుంచి కుప్పకూలాయి. ఇటర్నేషనల్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌పై కిందటిరోజు ఉదయం ఏకంగా 3001 డాలర్ల లెవల్స్‌లో ఉండగా.. ఇప్పుడు అది 3038 డాలర్లకు పడిపోయింది. ఇంట్రాడేలో 3020 డాలర్ల దిగువకు కూడా చేరింది. మరోవైపు వెండి ధర ఇంకా భారీగా కుప్పకూలిపోయింది. 33 డాలర్ల స్థాయి నుంచి 29.62 డాలర్లకు చేరింది.

**రేట్లు ఇలా**

దేశీయంగా కూడా ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడని విధంగా బంగారం రేట్లు దిగొచ్చాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర ఒక్కరోజులోనే రూ.1600లకు పతనమైంది. దీంతో ఇప్పుడు తులం బంగారం రేటు 84వేలకు పడిపోయింది. మరోవైపు 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.1740కు తగ్గడంతో ప్రస్తుతం పది గ్రాములకు రూ.91640కు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు భారీగానే దిగొచ్చాయి. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1600 తగ్గి తులం రూ.84150 వద్ద ఉంది. అలాగే 24 క్యారెట్ల పుత్తడి రేటు రూ.1740 పతనంతో పది గ్రాముల బంగారం ధర రూ. 91790 వద్ద ఉంది.

# ఉద్యోగుల అధిక పింఛన్ అప్లికేషన్లు తిరస్కరణ..

## ఆందోళనలో 7 లక్షల మంది




ప్రతి ఉద్యోగి కూడా తన జీవన కాలంలో పింఛన్ లేదా భవిష్య నిధి (PF) స్థిరంగా రావాలని కోరుకుంటారు. ఈ క్రమంలో భవిష్య నిధి సంస్థ (EPFO) ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు వారి జీతం ఆధారంగా అధిక పిఎఫ్ పెన్షన్ కోసం దరఖాస్తు చేశారు. కానీ ఇటీవల EPFO కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. వీటిలో అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరించడం, పింఛన్ మెరుగుదల సంబంధిత కొత్త మార్పులు ఉండడం మొదలైన అంశాలు చోటు చేసుకున్నాయి.

**EPFO% అంటే ఏంటి?**


EPFO అంటే ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్. ఇది భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ పరిధిలో పని చేసే సంస్థ. EPFO ప్రధానంగా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (PF), పెన్షన్ విధానాలను నిర్వహించే బాధ్యతను చూసుకుంటుంది. ప్రతి ఉద్యోగి వారి జీతానికి సంబంధించి కొంత మొత్తాన్ని ప్రావిడెంట్ ఫండ్ (PF) ఖాతాకు చెల్లించటం ద్వారా, వారి భవిష్యత్ దృష్ట్యా సొమ్మును EPFO నిర్వహిస్తుంది.

**EPFOలో అధిక పీఎఫ్ పెన్షన్ ఏంటి?**

అధిక పీఎఫ్ పెన్షన్ అంటే ఉద్యోగి తన ప్రస్తుత PF ఖాతా నుంచి ఎక్కువ మొత్తంలో పింఛన్ పొందడానికి చేసిన అప్లికేషన్. ఇందులో ఉద్యోగి ప్రస్తుత జీతం ఆధారంగా అధిక పెన్షన్ రేటును కోరుతూ EPFOకి దరఖాస్తు చేస్తాడు. ఆ క్రమంలో PF ఖాతాలో పెంచిన అమౌంట్ ఆధారంగా, ఉద్యోగి మరింత అధిక పెన్షన్ పొందగలుగుతాడు. కానీ ఇటీవల EPFO కొంతమంది PF సభ్యుల పెన్షన్ డిమాండ్లను తిరస్కరించింది. 17.49 లక్షల మందిలో 7.35 లక్షల మంది దరఖాస్తులను EPFO అనర్హులుగా ప్రకటించింది. ఈ మొత్తం సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**7 లక్షల మంది తిరస్కరణ**

అయితే ఈ ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రతిపాదనలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటివరకు, 24,006 మంది మాత్రమే అధిక పెన్షన్ ప్రయోజనాలను పొందగలిగారు. ఇక 2.14 లక్షల దరఖాస్తులను EPFO ఇంకా పరిశీలిస్తుంది. అయితే, 2.24 లక్షల దరఖాస్తులు ఆయా కంపెనీల నుంచి పెన్షన్ బాడీకి ఇంకా పంపలేదు. దీంతో అధిక పెన్షన్ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసిన 7.35 లక్షల మంది ఉద్యోగులు ఇప్పుడు నిరాశతో ఉన్నారు. ఎందుకంటే EPFO వారిని అధిక పెన్షన్ లభించే కోతలో కాకుండా, అనర్హులుగా ప్రకటించింది.



**అధిక పెన్షన్ డిమాండ్**

ఈ 7 లక్షల మంది ఉద్యోగులు, తమ ఆందోళనలను వ్యక్తం చేయడం మొదలు పెట్టారు. వారి అనుభవాలను, అభ్యంతరాలను వారు సోషల్ మీడియా ద్వారా చర్చిస్తున్నారు. అలాగే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నారు. ఇలాంటి అధిక పెన్షన్ డిమాండ్లకు EPFOకి భారీ మొత్తంలో ఖర్చు రావచ్చు. దాని ప్రకారం రూ.1,86,920 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా. ఈ అంచనాలపై మరింత వివరణను EPFO.. తాజా సమావేశంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (CBT) ముందు ఇచ్చింది. అయితే వీటిని ఎలా పరిష్కరిస్తారనేది ఇప్పుడు ఆయా ఉద్యోగులతోపాటు ఇది తెలిసిన వారిలో కూడా ఆసక్తి మొదలైంది.

**అధిక పెన్షన్‌కు అర్హత**

అధిక పెన్షన్‌కు అర్హత పొందడం కోసం EPFO నుంచి "మరింత పెన్షన్" సౌకర్యం పొందే మొదటి షరతు ఏమిటంటే, మీరు EPFOలో సభ్యత్వాన్ని సెప్టెంబర్ 1, 2014 తరువాత ప్రారంభించాలి. అలాగే, మీరు ఇప్పటికే EPFO సబ్‌స్క్రైబర్ అయితే, మీ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 1, 2014 తర్వాత కొనసాగాల్సిందే.



## కేఎల్ రాహుల్ ఖాతాలో అరుదైన ఘనత

ఢిల్లీ తరపున ఓపెనింగ్ బ్యాటర్‌లో కేఎల్ రాహుల్ బరిలోకి దిగి ప్రత్యేక జాబితాలో చోటు సంపాదించాడు. కేఎల్ రాహుల్ ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రత్యేక క్లబ్‌లోకి ప్రవేశించాడు. ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ బ్యాటర్‌గా 100 మ్యాచ్‌లు ఆడిన 13వ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ కంటే ముందు ఓపెనింగ్ బ్యాటర్లుగా 100 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్లు 12 మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు కేఎల్ రాహుల్ సీఎస్కేపై ఓపెనింగ్ బ్యాటర్‌గా ఆడటం ద్వారా ప్రత్యేక జాబితాలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఓపెనింగ్ బ్యాటర్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. శిఖర్ ధావన్ తన కెరీర్‌లో 202 మ్యాచ్‌లు ఆడాడు. దీని తర్వాత రెండో నంబర్‌లో డేవిడ్ వార్నర్ ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 163 మ్యాచ్‌లు ఆడగా.. అజింక్య రహానే 127 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్ 123 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ 123 మ్యాచ్ లతో జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో కేఎల్ రాహుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. కానీ ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. కేఎల్ రాహుల్ 5 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ జీషన్ అన్సారీ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఢిల్లీకి ముందు కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడేవాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నోకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే ఈ సీజన్ లో కేఎల్ రాహుల్ ఢిల్లీ తరపున ఆటగాడిగా పాల్గొంటున్నాడు.

### డగౌట్ నుండి ముంబై టీమ్ కు

## రోహిత్ సూచనలు

డగౌట్ లో ఉండి, ఎప్పటికప్పుడు మ్యాచ్ ను అంచనా వేస్తూ, ముంబై టీమ్ కు రోహిత్ సూచనఈ సీజన్ లో పూరన్ భీకర ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటివరకు 75, 70, 44 పరుగులతో ఆరెంజ్ క్యాప్ ను కూడా తన సొంతం చేసుకున్నాడు. ఇక ముంబైతోనూ సూపర్ టచ్ లో కన్పించిన పూరన్ ను స్లో బౌన్సర్ తో హార్దిక్ బోల్తా కొట్టించాడు. అతనికి అలా బౌలింగ్ చేయాలని రోహితే సూచించినట్లు కామెంటేటర్ సబా కరీం తెలిపాడు. పూరన్ వికెట్ పడిన తర్వాత ఉద్వేగంతో రోహిత్ ప్రవర్తించిన విధానంపై కరీం మాట్లాడాడు. ఇక ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై 12 పరుగులతో ఓడిపోయింది. ఇక మ్యాచ్ లో రోహిత్ ఇన్వాల్వ్ మెంట్ పై నెటిజన్లు ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. గాయాలతో ఇబ్బంది పడుతున్న స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, రోహిత్ త్వరలోనే జట్టులోకి వస్తారని హార్దిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ టోర్నీలో మూడు మ్యాచ్ లు ఆడిన రోహిత్ 21 పరుగులే చేశాడు. తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై డకౌట్, ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 8 రన్స్, ఆర్సీబీపై 13 పరుగులు చేశాడు. మొత్తం 3 మ్యాచ్ ల్లో 21 పరుగులతో విఫలమయ్యాడు. గత జనవరిలో ఆస్ట్రేలియాపై ఐదో టెస్టులో గాయపడిన జస్ ప్రీత్ బుమ్రా ఇంకా కోలుకోలేదు. తనెప్పుడు అందుబాటులోకి వచ్చే దానిపై స్పష్టత లేదు. ఇక ఈ సీజన్ లో ముంబై తడబడుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లాడిన ముంబై.. కేవలం ఒక్కదానిలోనే విజయం సాధించింది. మూడింటిలో మూడు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది.

# చెన్నై హ్యాట్రిక్ ఓటమి..

### 25 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం



ఐపిఎల్ 2025 లో భాగంగా చిదంబరం స్టేడియంలో జరిగిన 17వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. అనంతరం 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయడంలో కే.ఎల్. రాహుల్ కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ జేక్ ఫ్రేసర్ డకౌట్ అయినప్పటికీ, రాహుల్ 51 బంతుల్లో 77 పరుగులు (6 ఫోర్లు, 3 సెక్సులు) చేసి స్కోర్ వేగం పెంచాడు. రాహుల్‌కు అభిషేక్ పొరేల్ 20 బంతుల్లో 33 పరుగులు జోడించాడు. అక్షర్ పటేల్ (21), సమీర్ రిజ్వి (15), ట్రిస్టాన్ స్టబ్స్ (24) పరుగులతో జట్టు టోటల్ స్కోర్‌ను ఇంకొంత ముందుకు తీసుకెళ్లారు. ఢిల్లీ క్యాపిటల్ బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడంలో చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మెద్ (2/25) మినహా ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. ముఖేష్ చౌదరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. రవీంద్ర జడేజా, నూర్ అహ్మెద్, మతీష పతిరానా చెరో వికెట్ తీశారు. 184 పరుగుల విజయ లక్ష్యంతో క్రీజులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆరంభంలోనే చతికిలబడింది. 2 ఓవర్లు కూడా పూర్తి అవకుండానే ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర 3 పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ తరువాతి ఓవర్‌లో 3 బంతులకే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో రుతురాజ్ గైక్వాడ్ కూడా 5 పరుగుల స్వల్ప వ్యక్తిగత స్కోర్ వద్దే వికెట్ కోల్పోయాడు. అలా 20 పరుగులకే చెన్నై జట్టు 2 కీలకమైన వికెట్స్ కోల్పోయింది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో 5.3 ఓవర్ల వద్ద ఓపెనర్ డెవోన్ కాన్వే (14 బంతుల్లో 13 పరుగులు) కూడా ఔట్ అయ్యాడు. కాన్వే హిట్ ఇచ్చిన బంతిని అక్షర్ పటేల్ ఎక్స్‌ట్రా కవర్‌లో సింపుల్ క్యాచ్ పట్టాడు. జట్టు స్కోర్ 41 ఉండగానే చెన్నై జట్టు 3 వికెట్లు లాస్ అయింది. శివం దూబే (18), రవీంద్ర జడేజా (2) పరుగులకే ఔట్ అయినప్పటికీ విజయ్ శంకర్ 54 బంతుల్లో 69 పరుగులు చేసి నాటౌట్‌గా తుది వరకు పోరాడాడు. 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తరువాత మహేంద్ర సింగ్ ధోనీ క్రీజులోకి వచ్చాడు. అప్పటికి చెన్నై గెలవడానికి 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సి ఉంది. 26 బంతుల్లో 30 పరుగులు చేసిన ధోనీ కూడా నాటౌట్‌గానే మిగిలాడు. నిర్ణీత 20 ఓవర్లలో 158 పరుగులే చేయడంతో చెన్నై జట్టు ఢిల్లీ చేతిలో 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజయ్ శంకర్ పోరాటం వృధా అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ (2/27) తో రాణించాడు. మిచెల్ స్టార్క్, ముకేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్‌లు ఓడిపోయి ఐపిఎల్ 2015 పాయింట్స్ పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లో అన్నీ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 పాయింట్స్‌తో నెంబర్. 1 ర్యాంక్‌లో ఉంది. ఈ మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవికా దేవి, భార్య సాక్షి, కూతురు జివా అటెండ్ అయ్యారు. దీంతో ధోనీ రిటైర్ అవుతున్నారా అనే ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ పరిస్థితుల్లో విజయ్ శంకర్, శివమ్ దూబే ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. కానీ దూబే(18)ను విప్రజ్ నిగమ్ క్యాచ్ ఔట్ చేసి సీఎస్‌కేను కోలుకోలేని దెబ్బతీసాడు. రవీంద్ర జడేజా(2)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో సీఎస్‌కే 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. తక్కువ స్కోర్లకే టాప్-5 బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఆ తర్వాత ధోనీతో కలిసి విజయ్ శంకర్ నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విజయ్ శంకర్ 43 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవర్లు అయిపోతున్నా.. ఈ ఇద్దరూ భారీ షాట్లు ఆడకుండా జిడ్డు బ్యాటింగ్‌తో సీఎస్‌కే అభిమానులను విసిగించారు. పిచ్ కూడా నెమ్మదిగా మారడంతో బ్యాటింగ్ చాలా కష్టమైంది. తొలి 18 బంతుల్లో ధోనీ ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. తాను ఎదుర్కొన్న 19వ బంతిని ధోనీ సిక్సర్ బాదాడు. గెలుపు కోసం కాకుండా రన్ రేట్ మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ధోనీ-శంకర్ బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది. చివరి ఓవర్‌లో హిట్టింగ్ చేసిన ఈ ఇద్దరూ పరుగుల వ్యత్యాసాన్ని తగ్గించారు. ఈ మ్యాచ్‌లో అత్యంత విలువైన ఆటగాడిగా కేఎల్ రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77)అద్భుత హాఫ్ సెంచరీతో రాణించాడు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు మంచి లక్ష్యాన్ని అందించాడు. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ కారణంగా ఈ పిచ్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ అదనంగా 25 పరుగులు చేసింది. ఇది ఢిల్లీ క్యాపిటల్స్ విజయాన్ని సులువు చేసింది. ఈ మ్యాచ్‌లో విప్రజ్ నిగమ్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన విప్రజ్ నిగమ్ రెండు కీలక వికెట్లు తీయడంతో పాటు 27 పరుగులే ఇచ్చాడు. పవర్ ప్లేలోనే డెవాన్ కాన్వే(13)ను ఔట్ చేసిన విప్రజ్ నిగమ్.. అనంతరం డేంజరస్ శివమ్ దూబే(18) పెవిలియన్ చేర్చాడు. ఈ రెండు వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(0) డకౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ పోరెల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ చెలరేగాడు. ముఖ్యంగా అభిషేక్ పోరెల్ చూడ చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలో ఢిల్లీ వికెట్ నష్టానికి 51 పరుగులు చేసింది. అయితే నిలకడగా ఆడుతున్న ఈ జోడీని జడేజా విడదీసాడు. అభిషేక్ పోరెల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్ పటేల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే అతన్ని నూర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సమీర్ రిజ్వీతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన రాహుల్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 56 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఖలీల్ అహ్మద్ విడదీసాడు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ భారీ షాట్లు ఆడాడు. మతీష పతీరణ వేసిన ఆఖరి ఓవర్‌లో కేఎల్ రాహుల్, అషుతోష్ శర్మ ఔటైనా.. ఢిల్లీకి మంచి లక్ష్యమే దక్కింది.

## పవర్ ప్లేలో కీలక వికెట్లు కోల్పోయాం

బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన చెన్నై సూపర్ కింగ్స్ 25 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రుతురాజ్ గైక్వాడ్.. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. బౌలింగ్‌లోనూ 15-20 పరుగులు అదనంగా ఇచ్చినట్లు అంగీకరించాడు. ఢిల్లీ బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో తమ పతనాన్ని శాసించారని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ చేసి తమను దెబ్బ తీసారని తెలిపాడు. పవర్ ప్లేలో అతి జాగ్రత్తగా బ్యాటింగ్, బౌలింగ్ చేస్తుండటంతోనే హ్యాట్రిక్ పరాజయాలను ఎదుర్కొన్నామని అభిప్రాయపడ్డాడు. 'గత మూడు మ్యాచ్‌ల్లో మాకు ఏది కలిసి రాలేదు. మెరుగయ్యేందుకు మేం ప్రయత్నిస్తున్నా.. మాకు ఆశించిన ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలోనే మేం కీలక వికెట్లు కోల్పోయాం. ఇదే మా పతనాన్ని శాసించింది. ఇది మేం ఆందోళన చెందాల్సిన విషయమే. బౌలింగ్‌లో కూడా మేం విఫలమవుతున్నాం. 15-20 పరుగులు అదనంగా ఇస్తున్నాం. లేదంటే పవర్ ప్లేలోనే ఎక్కువ వికెట్లు కోల్పోతున్నాం. మా బలహీనతలను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలో మేం అతి జాగ్రత్తగా బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేస్తుండటం మాకు నష్టం కలిగిస్తోంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోతుండటంతో గెలవాలనే ఇంటెంట్ చూపించలేకపోతున్నాం. ఈ మ్యాచ్‌లోనూ మేం విజయానికి చాలా దూరంగా నిలిచాం. ఒక్క బ్యాటర్ మాత్రమే క్రీజులో నిలిచిపోయాడు. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. పిచ్ కండిషన్స్‌ను అద్భుతంగా ఉపయోగించుకుంది.

## తిలక్‌ను వెనక్కి పిలిచినదెవరు?

లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ తన పేలవమైన బ్యాటింగ్ కారణంగా 19వ ఓవర్‌లోనే రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఒక్కో పరుగు చేయడానికి కూడా అతను చాలా ఇబ్బంది పడ్డాడు. బౌండరీలు బాది మ్యాచ్ గెలిపించే అతని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. అతని స్థానంలో మిచెల్ సాంట్నర్ బ్యాటింగ్‌కు దిగాడు. కానీ దాని వల్ల కూడా ఫలితం లేకపోయింది. చివరికి ముంబై ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మ్యాచ్ అనంతరం పలువురు క్రికెట్ నిపుణులు ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెప్పాడా లేక హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆదేశించాడా, తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసింది ఎవరు అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ స్వయంగా తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేసి వెనక్కి పిలవాలనే నిర్ణయం తనదేనని వెల్లడించాడు. ఇది ఒక వ్యూహంలో భాగంగానే చేశానని ఆయన తెలిపాడు. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఫుట్‌బాల్‌లో మాదిరిగా తిలక్ వర్మను వెనక్కి పిలిచానని ఆయన చెప్పాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మేనేజర్ చివరి నిమిషంలో తన సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని మైదానంలోకి దించుతాడు. అదేవిధంగా క్రికెట్‌లో కూడా ఒక కొత్త ప్రయోగం చేయాలని ప్రయత్నించానని, అది చాలా ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. వాస్తవానికి, ముంబై చివరి 2 ఓవర్లలో 29 పరుగులు చేయాల్సి ఉంది. అయితే నిలకడగా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్న తిలక్ వర్మ ఈ ఓవర్‌లో కూడా బౌండరీ కొట్టలేకపోవడంతో ఐదో బంతి తర్వాత అతన్ని రిటైర్డ్ అవుట్ చేయాలని నిర్ణయించారు. అతను 23 బంతుల్లో కేవలం 25 పరుగులు మాత్రమే చేసి మైదానం వీడాల్సి వచ్చింది. ఈ విధంగా అతను ఐపీఎల్ చరిత్రలో రిటైర్డ్ అవుట్ అయిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతని కంటే ముందు 2022లో రవిచంద్రన్ అశ్విన్ రాజస్థాన్ తరపున ఆడుతూ లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనే రిటైర్డ్ అవుట్ అయ్యాడు. తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసినప్పుడు మొదట హార్దిక్ పాండ్యాపైనే ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా క్రికెట్‌లో ఇలాంటి పెద్ద నిర్ణయాలు కెప్టెనే తీసుకుంటాడు. తిలక్‌ను బయటకు పంపిన సమయం, అతని స్థానంలో సాంట్నర్‌ను పంపడంపై నిపుణులు సందేహాలు వ్యక్తం చేశారు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కూడా నెమ్మదిగా ఆడాడని వారు గుర్తు చేశారు. అతను 17 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు ప్రశ్నించారు. ఒకవేళ తిలక్‌ను బయటకు పంపాలనుకుంటే 2-3 ఓవర్ల ముందే ఈ చర్య తీసుకోవాల్సిందని వారు అభిప్రాయపడ్డారు.

# పంత్, దిగ్వేష్ సింగ్‌కు బీసీసీఐ షాక్

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. శుక్రవారం రాత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చివరి వరకు ఉత్కంఠగా సాగింది. ముంబై ఇండియన్స్ పై నెగ్గిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తో పాటు యువ స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ కు బీసీసీఐ జరిమానా విధించింది. ఈ ప్లేయర్లు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు వేర్వేరు కారణాలతో జరిమానా విధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా ఏప్రిల్ 4న జరిగిన 16వ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేటు కారణంగా కెప్టెన్ పంత్ కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో లక్నో టీమ్ చేసిన తొలి తప్పిదం. నిబంధనల ప్రకారం జట్లు తమ నిర్ణీత ఓవర్లను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ముంబైతో మ్యాచ్ లో ఫీల్డ్ సెట్టింగ్ కు అధిక టైమ్ తీసుకోవడం, బౌలింగ్ మార్పులతో టైం పట్టడంతో.. నిర్ణీత టైం లోగా ఓవర్ల కోటాను లక్నో టీమ్ పూర్తి చేయలేదు. దాంతో జట్టు కెప్టెన్‌గా పంత్ దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. స్లో ఓవర్ రేటు కారణంగా జరిమానా విధించారు. "శుక్రవారం రాత్రి లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఆ కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ కు జరిమానా విధించినట్లు" ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న బౌలర్లలో 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ దిగ్వేష్ సింగ్ ఒకడు. అతడి మ్యాచ్ ఫీజులో ఏకంగా 50 శాతం జరిమానా విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం లెవల్ 1 తప్పిదం కారణంగా మ్యాచ్ ఫీజులో సగం కోత విధించినట్లు ప్రకటన విడుదల చేశారు. వికెట్ తీసిన తర్వాత అనుచిత భాషను ఉపయోగించడం, అనుచితంగా ప్రవర్తించడం లాంటివి చేయడం ఈ సీజన్‌లో అతని రెండవ తప్పిందం. ఏప్రిల్ 1న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన %ూా+% మ్యాచ్‌లో ఇప్పటికే ఒక డీమెరిట్ పాయింట్ దిగ్వేష్ సింగ్ కోల్పోయాడు. యువ బౌలర్ దిగ్వేష్ మొత్తం 3 డీమెరిట్ పాయింట్లతో ఉన్నాడు. ఐపీఎల్ డిసిప్లీనరీ ప్రోటోకాల్ ప్రకారం, లెవల్ 1 ఉల్లంఘనలు మ్యాచ్ రిఫరీ అధికార పరిధిలోకి వస్తాయి. వారు తీసుకున్నదే తుది నిర్ణయం ,ఆటగాళ్లు, జట్టు అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. లక్నో టీమ్ జిగ్వేష్ ను మెగా వేలంలో రూ.30 లక్షలకు తీసుకుంది. ఇదివరకే పంజాబ్ తో మ్యాచ్ లో నోట్ బుక్ సెలబ్రేషన్ తో రూ.1.87 లక్షలు జరిమానాకు గురయ్యాడు. ముంబైతో మ్యాచ్ లోనూ మరోసారి అతిగా సెలబ్రేట్ చేసుకుని ఈసారి రూ.3.75 లక్షల జరిమానాకు గురయ్యాడు. ఓవరాల్ గా నాలుగు మ్యాచ్ లకే రూ.5.62 లక్షలు జరిమానా కట్టాడు. మ్యాచ్ తరువాత ఆటగాళ్లు తమకు నచ్చిన రీతిలో సెలబ్రేట్ చేసుకోవచ్చు. కానీ మ్యాచ్ మధ్యలో వికెట్లు తీసిన సందర్భాలలో, ఏదైనా ఇతరత్రా సందర్భంలో అవతలి జట్టు ఆటగాళ్లతో దురుసుగా ప్రవర్తిస్తూ ఐపీఎల్ నియమావళి ఉల్లంఘించినట్లు గుర్తిస్తే మాత్రం జరిమానాతో పాటు మెరిట్ పాయింట్లు కోల్పోతారు. ఇవి మరింత పెరిగితే మ్యాచ్ ల నుంచి నిషేధం పడిన సందర్భాలు ఉన్నాయి. పలువురు ఆటగాళ్లతో పాటు కెప్టెన్లు కొన్ని మ్యాచ్ లలో నిషేధం ఎదుర్కొన్నారు. ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్రమ్ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆపై బౌలింగ్ లోనూ సమష్టిగా రాణించడంతో పటిష్ట ముంబైని కట్టడి చేయగలిగారు. దిగ్వేష్ సింగ్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్ కీలక సమయాల్లో రాణించి వికెట్లు తీయడంతో ముంబై నుంచి విజయాన్ని లక్నో లాగేసుకుంది.

## హ్యాట్రిక్ విజయాలు ఊహించలేదు

ఐపీఎల్ 2025 సీజన్‌లో హ్యాట్రిక్ విజయాలు దక్కుతాయని తాను అస్సలు ఊహించలేదని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో ఢిల్లీకి ఇది వరుసగా మూడో విజయం. మ్యాచ్ అనంతరం తమ వరుస విజయాలపై అక్షర్ పటేల్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇంత సునాయసంగా హ్యాట్రిక్ విజయాలు అందుకుంటామని తాము అస్సలు ఊహించలేదన్నాడు. సమష్టి ప్రదర్శనతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డాడు. ఇంత సునాయసంగా హ్యాట్రిక్ విజయాలు సాధిస్తామని అస్సలు ఊహించలేదు. జట్టులో ప్రతీ ఒక్కరు ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. జట్టు సమతూకంగా ఉంది. కెప్టెన్‌గా మూడు మ్యాచ్‌లకు మూడు గెలవడం చాలా సంతోషంగా ఉంది. జట్టు సమావేశంలో జరిగే చర్చలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. నన్ను నేను రక్షించుకునేందుకే ఈ రోజు నేను ఎక్కువగా బౌలింగ్ చేయలేదు. నా చేతి వేలికి గాయమైంది. నాకు బౌలింగ్ చేయాలనిపించింది. కానీ ఇది సుదీర్ఘమైన టోర్నీ కావడంతో రిస్క్ తీసుకోలేదు. ప్రతీ మ్యాచ్‌లో కొన్ని మంచి క్యాచ్‌లతో పాటు చేజార్చిన క్యాచ్‌లు ఉంటాయి. ఇంకా మేం సరైన మ్యాచ్ ఆడలేదు. మేం మంచి ఆరంభం అందుకున్నాం. కానీ ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ. మూమెంటమ్ ఎప్పుడైన మారవచ్చు.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.



వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న

## ఫొటోలుషేర్ చేసిన

# నేషనల్ క్రష్ రష్మిక

అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.





# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది.అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ. 1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు.



# ఎన్టీఆర్ అభిమానులకు గుడ్‌న్యూస్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' మూవీ సక్సెస్ మీట్ కు గెస్ట్ గా హాజరైన విషయం తెలిసిందే. ఈవెంట్‌లో ఎన్టీఆర్ చాలా హుషారుగా మాట్లాడారు. దేవర హిట్ చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. దేవర మూవీని మీ భుజాలపై మోసి, ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీకోసం నేను ఎప్పటికీ కష్టపడతాను అని అన్నారు. అలానే తన అప్ కమింగ్ చిత్రాలపై క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఇన్ని రోజులు ఎన్టీఆర్ లైనప్‌కి సంబంధించి అభిమానులలో అనేక డౌట్స్ ఉండగా, ఇప్పుడు వాటిపై ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. మ్యాడ్ స్క్వేర్ మూవీ టీమ్ అందరి గురించి తొలుత మాట్లాడిన తారక్..ఆ తర్వాత సెక్యూరిటీ రీజన్స్ వల్ల దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు అవ్వగా.. ఆ తర్వాత విజయోత్సవ వేడుక జరపాలన్నా కూడా కుదరలేదు అని అన్నారు. ఇక దేవర సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. దేవర సీక్వెల్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో టాక్ వచ్చింది. కాని కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని తారక్ తెలిపారు. దేవర-2 లేదని అను కున్న వారందరికీ చెబుతున్నా.. కచ్చితంగా సీక్వెల్ ఉంటుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ మూవీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో దేవర 2కి కాస్త గ్యాప్ ఇచ్చా మని అన్నారు. అంటే కొరటాల శివతో దేవర-2, ప్రశాంత్ నీల్ తో ఒక సినిమా.. మొత్తం రెండు చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. అలానే నాగవంశీ నిర్మాతగా తాను ఓ సినిమా చేయనున్నానని వెల్లడించారు తారక్. ఆ ప్రాజెక్ట్ స్టార్ట్ అయిన దేన ఫ్యాన్స్ ను హ్యాండిల్ చేసే పూర్తి బాధ్యత తనకు అప్పగిం చబోతున్నట్లు చెప్పుకొచ్చారు ఎన్టీఆర్. ఇక పొగడాలి అన్నా, తిట్టాలన్నా కూడా వంశీనే దానికి ఇన్‌చార్జ్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలర్ ఫేమ్ నెల్స న్ దిలీప్ కుమార్ డైరెక్షన్ లో ఎన్టీఆర్ ఓ సినిమా చేస్తారని అప్పట్లో ప్రచారం జరగగా, ఆ మూవీని నాగవంశీ నిర్మించనున్నారని తెలుస్తుంది. కామెడీ చేయడం కష్టం కాబట్టి అదుర్స్ చేయడం లేదని నవ్వుతూ అన్నారు. ఇక అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2 అనే చిత్రాన్ని హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్నాడు జూనియర్.

# కూలీ వర్సెస్ వార్-2

ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ

## ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్


*తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉ ండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.*





# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం

**హృతిక్‌రోషన్**



యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌ న్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463